మల్లెలతో అంద ?గా అలంకరించిన మంచంమీద ఆమె వొద్దికగా కూర్చొని వుంది రతీదేవిలా. అది ఆనందమో . ఆందోళనో తెలీదు. టెన్షన్ వల్లేమో నా కాళ్ళు సన్నగా కంపిస్తున్నాయి. తలుపులు దగ్గరగా : సి మెల్లగా మంచం వద్దకు వెళ్ళి ఆమె పక్కన కూర్చున్నాను.


# యం. డి. యస్వాన్

# మాధ్వి

ఆమె కనురెప్పలు వాలి ోయి వున్నాయి. బహుశా సిగ్గుతో కాబోలు. ఆమె వైపు పర శీలనగా చూశాను.. పెళ్ళిచూపుల్లో కంటే, పెళ్ళిలోకంటే య ?కా అందంగా కనిపిస్తోంది.

ఆమెనెలా పలకరించాలో అ ంకాక చిన్నగా దగ్గాను. దిం ?న కనురెప్పలు ?త్తి నావైపు చూసింది.

చిత్రం!



ఆమె కళ్ళు నిండా నీరు.

నాకేం అర్థం కాలేదు. అవి ?నందబాష్పాలా, లేక నిజంగానే . ఆమె ఏడుస్తోందా?

ఆమె భుజం మీద అనున ?ంగా చేయి వేసి, ''ఎందుక ఏడుస్తున్నావు?'' మృదువుగా అడిగా ?.

''...... ''

''ఈ పెళ్ళి నీకు ఇష్టం లేదా ''

''ఇష్టమే''

''మరి నేనిష్టం లేనా?''

''అదేంకాదు.''

''అయితే నీ ఏడ్పుకి కార ? ఏమిటి?''

''చెప్పను.''

నేనామె చేతిని నా చేతిలోకి ?సుకున్నాను. నాజూగ్గా మృదువుగా వుందామె చేయి.

బంగారు రంగులో మెరిసి ?తున్న ఆమె చేతి మీద ఎర్రగా పండిన గోరింటాకు ముచ్చటగా వుంది.

''ఈరోజు నుంచీ మనిద్దరం భార్యాభర్తలం. జీవితాంతం కలిసిమెలిసి వుండాల్సిన వాళ్ళం. ఇద్దరిమధ్యా దాపరికం లేనిదే సిసలైన దాంపత్యం అవుతుంది. అందుకని, నీకొచ్చిన కష్టం ఏమిటో? నువ్వు ఎందుకు ఏడుస్తున్నావో? నాతో చెప్పు. నా చేతనైనంత వరకు నీ కష్టాన్ని తగ్గించడానికి ప్రయత్నిస్తాను. అది భర్తగా నా బాధ్యత. నీ సమస్యేమిటో చెప్పు.''

ఆమె ఒక్క క్షణం నా కళ్ళలోకి సూటిగా చూసి తలొంచుకుంది. ఆమె ముఖంలోని అమాయకత్వం నన్ను ఆకట్టుకుంది.

''నా బాధను మీరు తీర్చలేరు'' మొండిగా అంది.

''అసలు ఆ బాధేమిటో నువ్వు చెబితే కదా?''

''చెప్పినా ప్రయోజనం వుండదని నాకు తెలుసు.''


ఈసారి నాకు కోపం వచ్చింది ''నీ ధోరణి నాకేం నచ్చలేదు'' కోపంగా అన్నాను.

ఆమె నా వైపు అదోలా చూసి, ''చూశారా మీరిప్పుడే కోప్పడుతున్నారు. ఆ విషయం చెబితే ఇంకా కోప్పడతారు'' అంది.

నా గుండె వేగంగా కొట్టుకోవడం ప్రారంభించింది. అదేమిటి నేను కోప్పడే విషయం అంటోంది. కొంపదీసి ఈ అమ్మాయి పెళ్ళికి ముందే.. ఛీ... ఛీ ఏమిటీరోజు నేనిలా ఆలోచిస్తున్నాను? ఏది ఏమైనా ఆమె నుంచి మెల్లగా విషయాన్ని రాబట్టాలి.

నేను కోప్పడుతున్నట్టు తెలిస్తే ఈమె అసలు విషయం చెప్పకపోవచ్చు. అందుకే ముఖంపై లేని నవ్వును తెచ్చుకుని ఆమె చుబుకం పట్టుకుని బతిమాలుతున్నట్టు అన్నాను.

అడల్ట్స్ ఓన్లీ కథ! A



మానవ జీవితంలో శృంగారానిదే ప్రథమ ప్రాధాన్యత. అయితే ఎంత మంది శృంగార జీవితాన్ని ఆనందమయం చేసుకుంటున్నారు అనేది తేలేది కాదు. ఎందుకంటే అది వ్యక్తిగతం, బహిర్గతం చేయాల్సిన అంశం కాదని భావించడమే. ఈమధ్య డ్యూరెక్స్ గ్లోబల్ సెక్స్ సర్వే, ది పెంగ్విన్ అట్లాస్ ఆఫ్ హ్యూమన్ సెక్సువల్ బిహేవియర్ అనే సంస్థలు నిర్వహించిన సర్వేలో వెల్లడి చేసిన విషయాలు ఆశ్చర్యాన్ని, ఒకింత నిరాశను కలిగించాయి. 27 దేశాలకు చెందిన 18వేల మందిపై జరిపిన ఈ సర్వే కొత్త సంగతులను తెలియజేసింది.

## సెక్స్ గురించి ...

మొదటిసారిగా ఈ సర్వే భారతదేశంలో కూడా జరగడం విశేషం. ఈ సర్వే ప్రకారం 76 శాతం మంది కొత్త దంపతులు పెళ్లయిన తొలిరోజున ఆనందాన్ని పొందలేకపోయారని తేలింది. ప్రపంచవ్యాప్తంగా 30శాతం మంది సెక్స్ గురించి తెలుసుకునేందుకు సినిమాలను ఆశ్రయిస్తున్నారట. అలాగే 21 శాతం మంది పెళ్లయిన కొన్నాళ్ల వరకూ గర్భనిరోధక సాధనాలు వాడడానికి ఆసక్తి చూపిస్తున్నారని స్పష్టమైంది.

సెక్స్ ఎడ్యుకేషన్ ఆవశ్యకత గురించి పదే పదే చర్చించుకునే మనదేశం విషయానికొస్తే 20 సంవత్సరాల వయసు వచ్చే వరకూ దాంపత్య జీవితం అంటే ఏమిటో మనవారికి తెలియదుట. అయితే మనకన్నా చైనా, తైవాన్‌లు ఈ విషయంలో వెనుకబడి ఉన్నాయి. అమెరికాలోని యువతీ, యువకులు 16 సంవత్సరాలకే సెక్స్ గురించి తెలుసుకుని ఆ ఆనందాన్ని చవిచూస్తున్నారని ఈ సర్వే తెలియజేసింది. బ్రెజిల్, ఫ్రాన్స్‌లు తరువాత స్థానంలో ఉన్నాయి. అలాగే ఉద్యోగ బాధ్యతలు, కుటుంబ పరిస్థితులు, టెన్షన్‌లు దంపతుల మధ్య దూరానికి కారణమవుతున్నాయని కూడా సర్వే ఫలితాలు చెబుతున్నాయి. అలాగే 79 శాతం మంది యువకులు వివాహానికి ముందే సెక్స్ గురించి తెలుసుకోవాలనుకుంటున్నట్టు చెప్పారు. 60శాతం మంది అమ్మాయిలు సెక్స్‌పై అంతగా ఆసక్తి చూపించడం లేదని తేలింది. రాను రాను సెక్స్ జీవితంపై దంపతులకు ఆసక్తి తగ్గిపోతున్నట్టు సర్వేలు చెబుతున్నాయి. ఆలస్యంగా వివాహాలు చేసుకోవడం, ఆర్థిక భద్రత లేకపోవడం, వాతావరణ పరిస్థితులు, ఆరోగ్య కారణాల రీత్యా ఎంతోమంది ఆనందదాయకమైన జీవితానికి దూరంగా ఉంటున్నట్టు తేలింది. జీవితంలో సెక్స్ పట్ల ప్రజల వైఖరిలో వస్తున్న మార్పుకు ఈ సర్వే దర్పణం పట్టింది.

-ప్రియ

''నేను మహాత్మాగాంధీగారి అభిమానిని. అసలు కోపం అంటే ఏమిటో కూడా నాకు తెలీదు. విషయం ఏమిటో చెప్పు బుజ్జీ.''

ఆమె మళ్ళీ నా కళ్ళలోకి చూసింది. అసలే పెద్దవైన ఆమె కళ్ళకు కాటుక మరింత అందాన్నిచ్చింది. ఆమె అలా చూస్తుంటే నాకేదేదో అయిపోతోంది.

దొండపండుల్లాంటి ఆమె ఎర్రటి పెదాలు వూరిస్తుంటే ఆగలేక, తొలి ముద్దు అందుకున్నాను.

ఆమె సిగ్గుపడింది.

''ఇప్పటికైనా నా మీద నమ్మకం కుదిరిందిగా చెప్పు రేఖా?''

ఆమె సమాధానం చెప్పకుండా తన తలను నా గుండెల మీద ఆన్చింది. ఆ స్పర్శకు అయిస్సైపోయాను. నాజూకైన తన వ్రేలితో నా గుండెల మీద సుతారంగా రాస్తోంది. ఆమె తలలోని పూవులు మత్తెక్కిస్తుంటే అప్రయత్నంగానే నా చేయి ఆమె నడుం చుట్టూ తిరిగింది. మెత్తగా... మత్తుగా... హాయిగా అంది.

అలాగే ఆమెను అదుముకుని కళ్ళు మూసుకున్నాను.

''మా అమ్మా నాన్నా నన్నెంతో కష్టపడీ ప్రేమగా పెంచారు'' అంది.

''ఇందులో గొప్పేముంది? ఇది ప్రతీ తల్లిదండ్రులూ చేసే పనే'' అన్నాను.

''మా పెళ్ళిళ్ళు చేయడానికి మా నాన్న, రాత్రీ పగలూ కష్టపడుతున్నాడు!''

''అవును మరి! ముగ్గురు ఆడపిల్లలు కదా, తప్పుతుందా?''

''కానీ ఆయన కూడబెట్టింది అక్కయ్య పెళ్లికే సరిపోయింది. ఇంతలో- నాకు మీ సంబంధం వచ్చింది. మా నాన్న దగ్గర నా పెళ్ళికి డబ్బుల్లేవు. అలాగని ఆలస్యం చేస్తే మీలాంటి మంచి సంబంధం చేయిదాటి పోతుందని అప్పులు చేసి మా నాన్న ఈ పెళ్ళి చేశాడు.''

నేను కళ్ళు మూసుకుని, ఆమె చెబుతున్నది మౌనంగా వింటున్నాను.

''మాట్లాడరేమిటండీ? అక్కడ నా తల్లిదండ్రులు అప్పులతో అవస్థపడుతుంటే ఇక్కడ నేను మీతో సుఖంగా ఎలా వుండేది?''

''నిజమే వుండలేవు. కానీ వుండేలా నేను చేస్తాను'' ఆమెను మరింత బలంగా హత్తుకుంటూ అన్నాను.

ఆ వెంటనే ఏమైందో తెలీదు ఆమె నన్ను దూరంగా నెట్టేసి మళ్ళీ ఏడ్పు మొదలెట్టింది.

ఆమె వెక్కి వెక్కి ఏడుస్తుంటే, భయంగా ఆమె భుజం మీద చేయి వేసి,

''ఏమైంది మళ్ళీ ఎందుకు ఏడుస్తున్నావు?'' అడిగాను.

ఆమె నా చేతిని విసిరికొట్టింది. అలా అరగంట వరకూ ఏడుస్తూనే వుంది. నేను దిక్కులు చూస్తూ కూర్చున్నాను. బాగా అలసిపోయిందేమో నిద్రపోయింది. ఆమె వింత మనస్తత్వం అర్థంకాక నేను కూడా నడుం వాల్చాను.

★★★

రెండో రాత్రి కూడా చక్కగా అలంకరించుకుని నా వద్దకు వచ్చింది. ఆమెను తాకాలంటే భయమేసింది. మళ్ళీ ఎక్కడ ఏడుస్తుందోనని.

నా బాధను అర్థం చేసుకున్నదేమో- అల్లరిగా నవ్వింది.

నేనామె వైపు భయంగా చూశాను. ఆమె మాత్రం చనువుగా వచ్చి నా కళ్ళల్లోకి మత్తుగా చూసింది. ఇక ఆగలేక అమాంతం కౌగలించుకున్నాను.

''మీరేమీ అనుకోనంటే ఒకటడగనా?'' అంది.

పాలశంఖంలాంటి ఆమె మెడపై ముద్దులు అద్దుతూ-

''ఒకటేమిటి వందడుగు'' అన్నాను.

''మీరొప్పుకుంటే నేను కూడా వుద్యోగం చేస్తానండి''

''ఎందుకూ?''

''మరీ, మా నాన్నగారు అప్పులపాలైంది నా మూలంగానే కదా. అందుకని నేను ఉద్యోగం చేసి మా నాన్నగారి అప్పులు తీరుస్తాను.''

''అలా వీలుపడకపోవచ్చు. నువ్వు ఉద్యోగం చేస్తానంటే నాకేం అభ్యంతరం లేదు. కానీ, మా అమ్మ ఒప్పుకోదు. స్త్రీలు ఉద్యోగాలంటూ బయట తిరగడం ఆమె సహించదు.''

మెత్తని తన గుండెల్లో నా ముఖాన్ని హత్తుకుంది. అక్కడా వూపిరి ఆడటం లేదు. అయినా బావుంది.

''మీరు మీ అమ్మగారిని ఒప్పించలేరా?'' తీయగా అడిగింది.

''రాష్ట్రపతి మాటకైనా ఎదురు చెప్పే భావప్రకటనా స్వేచ్ఛ మన దేశంలో వుందికానీ మా అమ్మ మాటకు ఎదురు చెప్పే ధైర్యం మాత్రం నాకు లేదు'' అన్నాను.

ళ్ళంతే... ఆమె తోసిన ఫోర్సుకి మం ం మీద నుంచి క్రిందపడిపోయాను.

''అంత ధైర్యం లేనివారు ఈ మం ం ఎక్కే సాహసం కూడా చేయవద్దు. అక్కడే పడుకోండి.''

అంటూ దిండులో తల దాచుకుు మళ్ళీ ఏడ్పు మొదలెట్టింది. వాన రాకడా ప్రాణం పోకడా ఎప్పుడో తెలీ న్నట్టు ఇది ఎప్పుడు సంతోషంగా వుంటుందో, ఎప్పుడు ఏడ్పు అంద కుంటుందో అర్థం కాక, తలపట్టుకొని కూర్చున్నాను నేను!

★★★

ముచ్చటగా మూడో రాత్రి రానే ఎ ్చింది. ఈ మూడు రోజుల్లో రేఖను బాగా పరిశీలించాను. ఇంతకూ తేలి దేమిటంటే సగటు ఆడపిల్లలాగే ఈమెకూ తన తల్లిదండ్రులంటే ప్రా ణం. వారికి ఏ చిన్నకష్టం వచ్చినా తట్టు కోలేదు. మా పెళ్ళికోసం వాళ్ళ నాన్న గారు అప్పుల ఊబిలో కూరుకుపోయిన మాట కూడా నిజమే.

ఆరోజు మా పడక మిద్దెమీద సన్న జాజి పందిరి పక్కన ఏర్పాటు చేశారు. పున్నమి చంద్రుడు మబ్బులచాటు ుంచి దోబూచులాడుతున్నాడు. పసుపు రంగు పట్టు చీరలో ముద్దబంతి పు ్వులాగుంది రేఖ.

భోజనాల తరువాత తాంబూలం ్చుకోవడం వల్ల ఆమె లేత అధరాలు దొండపండులా పండి నన్ను కవ్విస్తు ంటే ఆగలేక, ఆ పెదాలను నా పెదాలతో బంధించాను. ఆమె గింజుకుంటో ి. నేను మాత్రం నా పట్టు విడవలేదు.

నేనూహించని విధంగా గట్టి ా నా క్రింది పెదవి కొరికేసింది. కెవ్వున అరుస్తూ ఆమెను వ లేశాను. ఒక చేత్తో నోరు మూసు కొని మరో చేయి బాధతో ఏ ిలిస్తూ నేను రంకె వేస్తుంటే ఆమె నవ్వుతోంది.

కొద్దిసేపు అలా నవ్వి- తరువాత ు నిజంగానే నొప్పికి విల విలలాడుతు న్నానన్న సంగతి గమనించిందేమో- బగబా వచ్చి, నోటికి అడ్డంగా వున్న నా చేతిని తీసింది. అక్కడ చిక్కటి ర ం కనబడేసరికి ఆమె కరిగిపోయింది.

''అయ్యయ్యో... పాపిష్టిదాన్ని ఏ ంటండీ. నేనేదో తమాషాకి చేస్తే రక్తం వచ్చేసింది. నన్ను క్షమించండీ'' అ టూ పైటతో రక్తం తుడిచింది.

నా ముఖమంతా ముద్దులతో ము చెత్తింది. నా బాధ గాలికి ఎగిరిపోయి, ఏదో మైకం ఆవహించింది. ఇక ఏ ాత్రం ఆలస్యం చేయలేదు నేను. ఇనుము వేడి మీదున్నప్పుడే ంచాలి. అందుకే ఆమెను నా కౌగిలిలో బంధించాను. ఆమె చెంపలను నా కతో సుతారంగా రాస్తూ ఆమెలో వేడిని రగిలించాను.

ఆమె అడ్డు చెప్పకపోయేసరికి నా ో ఉత్సాహం కట్టలు తెంచుకుంది. విల్లులా ఆమెను వంచి-వళ్ళంతా ుద్దులనే మన్మథ బాణాలు సంధించాను. ముందుగా తేరుకున్న ఆమె సిగ్గు లేవబోయింది. కానీ, నేనామెకు ఆ అవ కాశం ఇవ్వకుండా అలాగే కౌగిలిలో బంధించాను.

''వదలండి మీ మీద కోపం తగ్గలేదు నాకు'' చిరుకోపంగా అంది.

నేనామె కళ్ళల్లోకి చూస్తూ-''నీ కోపం తగ్గేమాట చెప్పనా- నా స్వంత డబ్బు కొద్ది మొత్తం బ్యాంకులో వుంది. ఇప్పుడు అది తీయాలంటే కుదరదు. అందుకే మరో ఏడాది గడువిస్తే అప్పటికి మరింత డబ్బు కూడా చేరుతుంది. అప్పుడు ఆ డబ్బు తీసి మీ నాన్నగారికి ఇచ్చేస్తాను'' అన్నాను.

ఆమె నమ్మలేనట్టు చూసింది.

''ఔను రేఖా నిజం. నీ మీదొట్టు. మీ నాన్నగారు బాధపడుతుంటే నువ్వు నాతో సుఖంగా వుండలేవు. నీ సంతోషమే నా సంతోషం. నీ బాధే నా బాధ. అందుకని నీ ఆనందం కోసం నేనీ పని చేస్తాను.''

ఆమె విస్మయంగా నావైపు కొద్ది క్షణాలు చూసి,

''మీరెంత మంచి వారండీ'' అంటూ నాపై ముద్దుల వర్షం కురిపించింది.

★★★

సరిగ్గా ఏడాది తరువాత మా మ్యారేజి డేని మా మామగారింట్లోనే జరుపుకున్నాము.

ఆ రాత్రి ''రేఖా నీకు మన మ్యారేజ్ గిఫ్ట్'' అంటూ అయిదొందల కట్టలను ఆమె చేతికిచ్చాను.

''ఎందుకండీ నాకింత డబ్బు?'' ఆశ్చర్యంగా అడిగింది.

''అదేంటోయ్ మరచిపోయావా? మన పెళ్ళినాటి ప్రమాణాన్ని? మన పెళ్ళికైన ఖర్చు మీ నాన్నగారికి ఇచ్చేస్తానన్నానుగా అదే ఇది'' అన్నాను.

ఆమె చిరునవ్వు నవ్వి అంది ''మీకింకా ఆ మాటలు గుర్తున్నాయా? అవి నేను పరిపక్వత చెందని రోజుల్లో చెప్పిన మాటలండీ. ఎలాగో నాన్నగారు ఆ అప్పులు తీర్చేశారు కానీ ఇప్పుడు వాళ్ళకంటే ఈ డబ్బుతో మనకే అవసరం.''

''మనకా?''

''అవును. ఆ డబ్బును అలాగే వుంచండి, పుట్టబోయే మన బిడ్డ పేరు మీద ఫిక్స్‌డ్ చేద్దాం.''

''అది కాదు రేఖా, మీ నాన్నగారి అప్పులు తీరిపోయినా నీ చెల్లెలి పెళ్ళి చేయాలిగా''

''వాళ్ళ తంటాలేవో వాళ్ళు పడతారు. మీరు మాత్రం నేను చెప్పినట్టు చేయండి. లేదా నా సంగతి తెలుసుగా'' అంటూ బెదిరించింది.

సరిగ్గా సంవత్సరం క్రితం శోభనపు రాత్రి, తన తల్లిదండ్రుల కష్టాలు తల్చుకుని ఏడుస్తూ కూర్చున్న ఆ మనిషేనా ఇది? అనిపించింది నాకు.

ఇప్పుడామెకు తన పిల్లల భవిష్యత్తు ముందు తన తండ్రి కష్టాలు గుర్తుకు రావడం లేదు. ఈ మార్పుకు పరిపక్వత అంటూ చక్కని పేరు పెట్టుకుంది. పెళ్ళికాక ముందు తల్లికి మాత్రమే భయపడేవాడ్ని ఇప్పుడు ఆ స్థానాన్ని రేఖ ఆక్రమించడంతో ఆమె చెప్పినట్టు చేయక తప్పలేదు మరి. ★

